ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

10.08.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. **రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని మంత్రి వర్గ ఉప సంఘం నిర్ణయించింది.**
2. **కోర్ బ్యాంకింగ్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులను కోరారు.**
3. **పటిష్ఠమైన కార్యాచరణ ప్రణాళిక ద్వారా వీధి కుక్కల సమస్యను సమర్థంగా పరిష్కరించాలని బిఆర్ ఎస్ నాయకుడు హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**
4. **ఒలింపిక్స్ లో అద్భుతంగా ఆడి దేశానికి కాంస్య పతకం సాధించి పెట్టిన హాకీ జట్టును కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ సత్కరించారు.**

## RATION CARD:

రాష్ట్రంలో అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరు చేయడం జరుగుతుందని మంత్రివర్గ ఉప సంఘం స్పష్టం చేసింది. అందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు తెలిపింది. ఈ రోజు సచివాలయంలో మంత్రివర్గ ఉప సంఘము సమావేశమై తెల్ల రేషన్ కార్డు ల జారీపై లోతుగా చర్చించింది. నీటిపారుదల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపసంఘము సభ్యులు ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజ నరసింహా , రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , పౌర సరఫరాల కార్యదర్శి డి.యస్ చౌహాన్ , ఆరోగ్య శాఖా కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు తదితరులు పాల్గొన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న

అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు లభించే విధంగా అధ్యయనం చేస్తున్నట్టు సంఘం తెలిపింది. కార్డుకు గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్న వారి వార్షిక ఆదాయం లక్షన్నర రూపాయలు, నగరాల్లోని వారికి 2 లక్షల రూపాయల వార్షిక ఆదాయ పరిమితి విధించేందుకు ప్రతిపాదిస్తున్నట్టు పేర్కొంది. ఈ అంశాలపై పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల అభిప్రాయాలు సేకరించి విధి విధానాలకు తుదిరూపం ఇవ్వనున్నట్టు మంత్రి వర్గ ఉపసంఘం వివరించింది. తెల్ల రేషన్ కార్డుల జారీకి సంబంధించి సక్సేనా కమిటీ సిఫారసులను కూడా పరిగణలోకి తీసుకోనున్నట్టు చెప్పింది.

**(PN)**

**FM-RBI CBD MEETING:**

బ్యాంకులు కోర్ బ్యాంకింగ్ పై దృష్టి పెట్టాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. కొత్త ఢిల్లీలో ఈ రోజు రిజర్వ్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ డిపాజిట్ల సేకరణ, రుణాల వితరణ వ్యవహారాలను బ్యాంకులు ప్రాధాన్య క్రమంలో కొనసాగించాలని నిర్మలా సీతారామన్ సూచించారు. సమావేశంలో పాల్గొన్న రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తి కాంత దాస్ మాట్లాడుతూ రుణాలకు, డిపాజిట్లకు వడ్డీ రేట్లను బ్యాంకులు తామే నిర్ణయించుకోవచ్చని, నియంత్రణ తొలగిస్తున్నామని చెప్పారు. బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ, సవరణల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారని ఆర్థిక మంత్రి తెలిపారు. సవరణల్లో కొన్ని సహకార బ్యాంకింగ్ రంగానికి సంబంధించినవి కూడా కొన్ని ఉన్నాయన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

**(NSD)**

**HARISH RAO:**

సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలో వీధి కుక్కల సమస్యను సమర్థవంతంగా పరిష్కరించాలని బి ఆర్ యస్ నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస చర్యలు కూడా లేకపోవడం వల్ల వీధి కుక్కల దాడులు పెరిగిపోయాయని అన్నారు. వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో నిన్న నవజాత శిశువును కుక్కలు తినేయడం వంటి సంఘటనలు అనేకం జరిగినా ప్రభుత్వంలో కదలిక లేదని అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుక్క కాటుకు వేసే ఔషధాన్ని అందుబాటులో ఉంచాలని హరీష్ రావు కోరారు.

వీధి కుక్కల దాడులను నివారించేందుకు తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ రోజు గాంధీ భవన్ లో విలేకర్లతో మాట్లాడుతూ ఆయన కుక్కల దాడితో పిల్లలు గాయపడుతున్నారని, కొన్ని చోట్ల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి గట్టి చర్యలు తీసుకోవాలని నిరంజన్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజినర్సింహన్ కోరారు.

కాగా ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో కుక్కలు మూడు రోజుల నవజాత శిశువును పీక్కు తిన్న ఘటనపై ఎంజీఎం సూపరింటెండెంట్ సీహెచ్ మురళి స్పందించారు. కుక్కలు పీక్కు తిన్న మృత శిశువు ఎంజీఎం చికిత్స నిమిత్తం వచ్చిం ది కాదని నిర్ధారించుకున్నట్లు తెలిపారు. బయట ప్రదేశం నుండి కుక్కలు నోట కరుచుకొని వచ్చి ఉండవచ్చని భావిస్తున్నామని , దీనిపై సామాజిక, ఇతర మాధ్యమాలలో వస్తున్న వార్తల తో ఎంజీఎం ఆసుపత్రికి సంబంధం లేదని స్పష్టం చేశారు.

**(DESK/ PN/ PTC)**

**స్టాస్ ఫోర్డ్ - సీఎం:**

తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ , న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలకు సాంకేతిక సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం అమెరికా కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీని కోరింది. ఈ బృందం స్టాన్ ఫోర్డ్ ను సందర్శించి బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది.

**(PN)**

**PM-CROPS:**

వాతావరణ పరిస్థితులను తట్టుకొని పోషక విలువలతో పాటూ అధిక దిగుబడినిచ్చే 109 రకాలైన పంటలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు ఢిల్లీలో ఆవిష్కరిస్తారు. రైతులు, శాస్త్రవేత్తలతో కూడా ప్రధాన మంత్రి ముచ్చటిస్తారు. 61 పంటలు, 34 క్షేత్ర రకాలు, 27 ఉద్యాన పంటలను ప్రధాని విడుదల చేస్తారు. క్షేత్ర రకాలలో తృణ ధాన్య విత్తనాలు, ఉద్యాన పంటల్లో పళ్లు, కూరగాయలు, ప్లాంటేషన్ మొక్కలు, దుంపలు, సుగంధ ద్రవ్యాలు, పూలు, ఔషధ మొక్కలు ఉన్నాయి.

**(NSD)**

**NIDM:**

ఈ రోజు జాతీయ అంతరిక్ష దినాన్ని పురస్కరించుకొని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ సంస్థ విపత్తు నిర్వహణలో అంతరిక్ష, సాంకేతిక పరిజ్ఞానంపై ఒక రోజు జాతీయ సదస్సును నిర్వహించింది. కేంద్ర హోం శాఖ, నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ ఈ

సదస్సు నిర్వహణలో పాలుపంచుకున్నాయి. విపత్తులు జరిగినప్పుడు స్పందించి సాధారణ పరిస్థితులు నెలకొల్పడంలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞాన పాత్ర గురించి జరిగిన చర్చల్లో 300 మందికి పైగా పాల్గొన్నారు.

**(NSD)**

**HAR GHAR TIRANGA:**

హర్ ఘర్ తిరంగ జాతీయ పతాకాల విక్రయాన్ని తెలంగాణ పోలీస్ శాఖ ప్రారంభించింది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా దేశ భక్తి భావన, సమైక్యత స్ఫూర్తి పాదుకొల్పేందుకు దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతున్నది. 20 x30 ఇంచుల పతాకాన్ని 25 రూపాయలకు తెలంగాణ 33 జిల్లాల్లో ఉన్న 6,214 తపాలా కార్యాలయాల్లో వీటిని తీసుకోవచ్చని తపాలా శాఖ తెలిపింది. ఈ – పోస్టాఫీస్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ విక్రయ సదుపాయం కూడా ఉంది.

**(PN)**

**జోగులాంభ గద్వాల జిల్లా**

జోగులాంట గద్వాల జిల్లా అయిజ మండలంలో వ్యవసాయ పొలాలలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు మేడికొండ భీమ్ సేన్ రావు ఆధ్వర్యంలో జాతీయ జెండాల ను పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షు డు రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా హర్గర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునివ్వడం

జరిగిందని తెలిపారు. ఈరోజు నుంచి ఈ నెల 15 వరకు ఇంటింటా జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు.

**(PTC)**

**WEATHER:**

రాగల 24 గంటల్లో తెలంగాణలోని ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. వచ్చే వారం రోజుల్లో రాష్ట్రంలోని పలు చోట్ల తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షం లేదా జల్లులు కురవవచ్చునని వాతావరణ కేంద్రం తెలిపింది.

**(PN)**

**SEIZE:**

డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ ప్రాంతీయ అధికారులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 3 కిలోల ఇఫెడ్రిన్ ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ 60 లక్షల రూపాయలు ఉంటుందని భావిస్తున్నారు. నిర్ధిష్ట సమాచారాన్ని అనుసరించి డిఆర్ఐ అధికారులు హైదరాబాద్ లో నిన్న అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.

**(PN)**